# తయారు తిరగబడింది!

మంధా వేంకట రమణారావు



ఓ మందుల కంపెనీలో తాయారు పి. ఏ. కమ్ టైపిస్ట్ కమ్ టెలిఫోన్ ఆపరేటర్. పాతికేళ్ళు దగ్గర పడుతున్నాయి. పెళ్ళికాలేదు. ఎన్నో పెళ్ళి చూపులయ్యేయి. ఎందుకో ఒకందుకు సంబంధం తప్పిపోడం రివాజయింది. ఇంక మరి పెళ్ళి చూపులకి మగాడి ముందు నిలబడనను కుంది. చాలా చురుకైన పిల్ల. స్వతంత్ర భావాల మనిషి.

ఇవాళ అమ్మ పోరుపడలేక ఒక పెళ్ళి కొడుకు ముందు నిలబడ్డానికి నిశ్చయించు కుంది. ఇదే ఆఖరి పెళ్ళికొడుకు చూపు లని అమ్మకి వార్నింగిచ్చింది. ఆఫీస్‌నించి వచ్చేసరికి ఐదు దాటింది.

"హమ్మయ్యా! వచ్చేవా అమ్మా! ఓ రోజన్నా సెలవు లేకుండా ఏమిటీ పని తల్లీ?" అమ్మ సతాయించింది.

"రాక చావనా!" తాయారంది విసుగ్గా.

"శుభమా అని పెళ్ళిచూపులు పెట్టుకొని చావడం ఏమిటే?"

"వాడికి నచ్చకపోతే చావే కదా ఆడ పిల్లకి గతి?".

"చావకమ్మా చావకు! నచ్చుతావు!"

---

*కన్నెపిల్ల తిరగబడితే కథ ఎలా వుంటుంది?*

---

"అతడు మెచ్చకపోతే? నాకతడు నచ్చక పోతే?"

"అందరూ మెచ్చిన అందాన్ని అతగాడు మెచ్చడే? ఇంక నీకు నచ్చడం మానడం ప్రశ్నేలేదు. బ్రహ్మాండమైన సంబంధం! వెగం స్నానంజేసి ముస్తాబవు. నీ బాస్ నీ పుట్టినరోజు ప్రెజెంటిచ్చిన చీరకట్టుకో!"

"ఇలాగే నన్ను చూడమను! వేషాలు వెయ్యలేను!"

"ఆ చెమట ముఖం! ఆఫీసు బటలు!"

"ఈ చెమట ముఖం, ఈ బట్టలూచూస్తే అందరూ ఇష్టపడతారే- ఇతడేం దేవలోకం నించి దిగబడ్డాడా? ఈయెనగారికి సంసారానికి సతి కావాలా, సరసానికి సానిది కావాలా?"

"అదేమిటమ్మా ఆ మాటలు! మరెక్కడా అనకు! వాళ్ళు వింటే ఎంత బరిదిగి పోయిందమ్మా అని వీధి గుమ్మంలోంచే ఉడాయిస్తారు."

"పోతే పోనీమనమ్మా! కాని నువ్వు మాత్రం వేశ్యమాతలా ప్రవర్తించబోకు!"

"చూడగా నువ్వే అతగాడ్ని పెళ్ళి చూపులు చూసి హడలుకొట్టించేలా ఉన్నావ్!"

"అవునమ్మా! నేనే అతగాడ్ని చూస్తాను! వాడిక్కడికెందుకు రావాలి? వాడింటికి మనమే వెళ్దాం! ఉన్న ఊరేగా? పెళ్ళి చూపుల ఖర్చు భరించమను వారిని!"

"చదవ్వేస్తే ఉన్న మతి పోయిందిట! కనీసం ఆ చీరయినా మార్చుకో! ముఖం కడుక్కొని పౌడర్ అద్దుకో!"

"నో! నో! మదర్! అదేం కుదరదు! నేను సానిముండని కాను! వాడు నన్ను కొనుక్కోడంలేదు. నేనే వాడ్ని కొనుక్కోజూస్తున్నాను! వాడి వెల వాడు చెప్పుకున్నాక వాడూ వాడి వెలా నాకు నచ్చితే చూదాం సంగతి."

"వాడూ.........వాడూ....అనకమ్మా! అతనూ....అతనూ అను! ఆయనా.... ఆయనా అను! పంతాలకి పోకు! పిడుగు పాటి కేళ్ళు మీద పడనున్నాయి! ఏంచూసి విర్ర వీగుతున్నావ్? ఈ సంబంధం తప్పిపోతే ఇంత మంచి సంబంధం మరి మనకి దొరకదు!"

"బంధం ఏర్పడనంత వరకూ ఏదీ సంబంధం కాదమ్మా! ఏళ్ళు వస్తూనే వుంటాయి, పోతూనే వుంటాయి! మనుషులు పుడుతూనే వుంటారు .... చస్తూనే వుంటారు! నేను పుట్టేను.. పెరిగి పెరిగి విరిగి, చావక మానను ఎక్కడ్నించొచ్చేనో అక్కడికి పోక మానను! ఆడవాళ్ళనే రైలు బండెక్కిపోయి, భూమనే మట్టిగుట్ట మీద దిగేను. ప్రయాణం ఆఖరవగానే ఎక్కడ్నించొచ్చేనో అక్కడికి పోతాను! ఎంత వేగం వయసు పెరిగి జీవం పోతే అంత మంచిది కదే? పెళ్ళ కాదంటావు? సుఖపడతాననుకో? మొగుడూ, పిల్లాపీచూ, ధరలు పెరగడం, సంసార బంధం ఉండవుకదా!"

"నీకెవడు చెప్పేడే? ఈ వేదాంతం కబుర్లు? ముసలికాలం మీదపడితే, కాలుకీ చెయ్యికీ ఎవడుంటాడే?"

"ఎవడూ లేకపోతేనేం అమ్మా? బాధపడి బాధపడి దిక్కూ మొక్కూలేక ఎన్ని మానవ శరీరాలు అంతం అవడంలేదు నా బతుకు అందుల్లో ఒకటవుతుంది!"

"పద లోనికి! నీకిలా కాదు! నేను స్వయంగా నీ అలంకరణ చూసుకుంటాను గిరిమీద హరిపడ్డా ఈ సంబంధం పోనివ్వను!" అంది అమ్మ.

"హరిమీద ఎప్పుడూ గిరి పడదమ్మా! బరువు మోసే గిరిమీదే హరితో సహితంగా అందరూ బరువు పడేసేది!"

## 2

"స్వాగతం! సుస్వాగతం!"

"యువరాజాధిరాజ! శ్రీరాజ మార్తాండ కన్యాపిత భయంకర! కన్యా మానస సంహార! కట్నాపేక్ష పట్టభద్ర! మాతా వాక్యబద్ధ! శ్రీశ్రీశ్రీ చింతకాయల చిట్టిబాబుగారు వెంచేస్తున్నారహో! పరాక్! బహు పరాక్!"

"దయ చెయ్యండి సార్! దయ చెయ్యండి! ఆసీనులుకండి!"

ఎసైడ్! "అబ్బ! ఎంత పటిన్యాతో దిగబడ్డాడురా నాయనా! పాతికమంది! పాతికా × 2 స్వీట్లూ .... పాతిక ప్లేట్ల హాట్లూ .... పాతిక కోకో కోలాలు వంద రూపాయలకి శ్రీ మంగళహారతి! ఇంతకి ఇందులో ఎవడా చూపుల కొడుకు?"


"వాడే!"

"ఎవడెవడు?"

"ఆ నల్లటివాడే .... ఆ పద్మనయనమ్ములవాడే .... సూట్ వేసుక, టై కట్టుకున్నావాడే."

"అబ్బ! కాలి ఆరిన చింతమానులా


తళతళలాడే తెలుపు
రీగల్ తెలుపు




కాలర్లు, అంచులు, పిల్లల బట్టలపై ఎక్కువ మురికి ఉంటుంది. సాధారణంగా వదలని మురికిని కూడా 'రీగల్' తొలగించి బట్టలను కాంతివంతముగా చేస్తుంది.
నేడే వాడి చూడండి.

రీగల్
భారతదేశపు
అత్యధిక శక్తివంతమైన
డిటర్జెంట్ బట్టల సబ్బు

Rediffusion/DI

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ గీతే వాద్యే తథా నృత్యే। సంగ్రామే రిపుసంకటే॥
ఆహారే వ్యవహారేచ। త్యక్తలజ్జః సుఖీభవేత్॥

పాట పాడేవేళ, నృత్యం చేసే సమయంలో, వాద్యాలు వాయించేటప్పుడు, శత్రువుతో పోరాడే సందర్భంలో, శత్రు బాధ కలిగిన వేళ, భోజన సమయంలో, వ్యవహారాలలోను మొగమాటం వదలినవాడు సుఖపడతాడు.

కంఠస్థం చేయాలి

ఉన్నాడు! కళ్ళు కాలుతున్న చింతనిప్పుల్లా ఉన్నాయి - పొడుగులో వామనుడికి పోటీగా ఉన్నాడు! ఇంత ఉక్కలో ఉన్ని సూటేల?"

"ఆగండాగండి! తమ ప్రశ్న పరంపరలకు నా ఉత్తరాలు తీసుకోండి! నల్లగా వున్నాడంటారా? శ్రీరాముడు నలుపు.... శ్రీకృష్ణుడు నలుపు.... శ్రీనివాసుడు నలుపు. మహమదాలీ నలుపు. ఇడీ అమీన్ నలుపు కావున అబ్బాయి దైవాంశ సంభూతుడే తప్ప వేరొండుగాడు! ఇంక పొట్టివాడంటారా? పొట్టివాడికే పుట్టెడు బుద్ధులు. పొట్టివాడే సీమ చాకు! నెపోలియన్ పొట్టి. నెహ్రూ పొట్టి. లాల్‌బహదూర్ పొట్టి. అక్బరు పొట్టి. అప్పలసామి పొట్టి! కాబట్టి అబ్బాయి జీనియస్ సార్! ఇంక ఉన్ని సూట్సే ఉన్న సూటు కావడాన వేసుకోక తప్పలేదు! కాస్త జబరుగా కనిపిద్దామని!"

"అబ్బబ్బ! అబ్బాయి సోకు! జబరు మొయ్య జాకెట్టేసుకున్నట్టు!"

"అంతేనంతే సార్.... అంతేకద సార్! జాకట్టు కట్టు.. చనుకట్టు.. కనుకొట్టు.... మినపట్టు.. ఒకపట్టు...."

"ఏమిటి మగ పెళ్ళి పెద్దగారూ! తమలో ఇంతగా కపిత్వం ప్రకోపిస్తోంది!"

"పిత్తం కాస్త ఎక్కువయి కపిత్వం పుట్టుకొస్తోందమ్మా!"

ఇలా ప్రిలిమినరీ "డ్రై" లాగులయ్యాక సర్వే ఆరంభమయింది —

"అయితే ఇదా మీ యిల్లు? బాగుంది! బాగుంది! స్వంతమా? అద్దె కొంపా? స్వంతమే? వండర్‌ఫుల్! వాసాలు గుగ్గిలం కర్రా.... టేకుకర్రా? టేకే? సుపర్బ్! వంద వాసాలన్నా కనిపిస్తున్నాయి!"

"అమ్మో! అమ్మో! తిన్న ఇంటి వాసాలు లెఖ్ఖపెట్టే వాళ్ళున్నారు కాని, తినకుండానే వాసాలు లెఖ్ఖ పెట్టేస్తున్నాడే పెళ్ళి కొడుకులుంగారు!"

"చెప్పేం కదండీ? మావాడు జీనియస్సని! కనకుండానే పుట్టబోయే పిల్ల సెక్స్ జెపుతాడు. వినకుండానే వేదాంత సారం వల్లిస్తాడు. తినకుండానే గారెల చేదు చెప్పగలడు. ఆవులించకుండానే పేగులు లెఖ్ఖ పెట్టగలడు. వలువలుండగానే వనితల వంపులు అంచనా కట్టేస్తాడు! శీలవతి శీలం ఎంత లూజో.... పైటతో గ్రహించేస్తాడు. టేపు అవసరం లేకుండానే వైటల్ స్టేటస్టిక్స్ కొలిచే గలడు- బహుముఖ ప్రజ్ఞావంతుడు!"

"ఉద్దండుడే! ఇంకా ఏమిటి మీవాడి ప్రజ్ఞా విశేషాలు?"

"సెక్స్ గురించి థియరీ పరంగా చదవవల్సిన గ్రంథాలన్నీ చదివీసేడు. హెవలక్ ఎల్లిస్‌ని ఔపోసనపట్టేసేడు. మేరీస్టూప్‌ని పచ్చడి చేసుకు నంచుకున్నాడు. వాత్స్యాయనుడ్ని పులుసులో తరిగి పడేసి జుర్రుకున్నాడు .... స్త్రీ శరీరపు అనుపానులని తలవెంట్రుకతో ఆరంభించి కాలి గోరి వరకూ ఉండే అజీవ, సజీవ సౌందర్యాసౌందర్యాలనీ, స్త్రీ మనసులోని కాన్షస్, సబ్ కాన్షస్, డీప్ సబ్ కాన్షస్ తత్వాలని టీకాతాత్పర్య సహితంగా చెప్పగల బాల బ్రహ్మచారీ వరుడు - తను తెలుసుకున్నవీ, తెలుసుకోనివీ, అనుభవంలో పెడదామని ఉవ్విళ్ళూరుతున్నాడు! ఉత్సాహవంతుడు!"

"సర్వగుణ సంపన్న. సర్వగుణాభిరాముడందుమా!"

"మరే.. మరే..!"

### 3

"ఎంత కమ్మతారు మీ మగతనాన్ని?". ఒక మృదుమధుర కంఠం ప్రశ్నించగా, అదరిపడి, మగ పెళ్ళివారంతా అటు చూసేరు.

ప్రాన్పడిపోయేరు! షాక్! షాక్! షాక్! ప్రశ్నిస్తున్నది పెళ్ళికూతురు!

"నువ్వేనా? నువ్వేనా అడిగింది?" అని అడిగాడు పెళ్ళికొడుకు.

"ఔను సార్! నేనే అడిగింది!" సిగ్గు మాత్రం పడకుండా జవాబిచ్చింది.

"ఔరా! ఏమిటీ విపరీతం? నువ్వు పెళ్ళి

(రు. 5000/-ల ఆకర్షణీయ బహుమతులు) ఎంట్రీ ఫీజు లేదు

ఈ సంవత్సరపు గొప్ప ఆఫర్

బహుమతులు : వాచ్, కెమెరా, టేపురికార్డర్, రికార్డ్‌ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : అమెరికన్ డిజైన్ లేక ఆర్ట్ సిల్క్ ప్రింటెడ్ చీర రు. 60/- మాత్రమే. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది మరియు ఇది ముఖ్యమైన షరతుగల పోటీ. లేకపోతే దయచేసి పోటీలో పాల్గొనవద్దు.

| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

21 సహాయమునకు

నిబంధనలు : తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళుగీసి 4 నుండి 12 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 24 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒకకుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మా కార్యాలయమునకు మొదటగా ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి. వివాదములు ఆలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 23-5-78

ATLAS TEXTILES (AJS-24) P. B. No. 95, ALIGARH-202001.

కూతురు వేతల వంచుక కూర్చోడాలు లేవా? క్రీగంటి వాల్గంటి చూపులులేవా? తేనెలూరు సిగ్గు పలుకులు లేవా?"

"లేవు.... లేవు! నేను పెళ్ళికూతుర్ని కాను! నా మట్టుకో సంసారమనే యిల్లు కట్టుకుందామనుకున్నాను. అందుకేం కావాలని ఆలోచిస్తే. ఒక మగాడు కావాలని తేలింది. ఏడనున్నాడెక్కడున్నాడు నా చక్కని వాడూ.... అని ఆలోచిస్తే .... ఏముంది.... పెళ్ళికొడుకుల సంత రోజూ అవుతోంది.. డబ్బెట్టుకుంటే నాక్కావల్సినవాడ్ని పైసలు చెల్లించి తెచ్చేసుకోవడమే అని తెల్సింది- అందువల్ల నువ్వు అమ్మబడేవాడివి .... నేను కొనుక్కొనే యజమానురాల్ని!"

"మాటలు తిన్నగా రానీ అమ్మాయ్!"

"మాటలు కట్టిపెట్టి నోర్మూసుక కూర్చోవోయ్ అబ్బాయ్: నీ అమ్మ నను మాట్లాడుకుంటాం! అమ్మబడే వస్తువుకి మాట్లాడే హక్కులేదు .... యజమానిని ఎంచుకొనే అర్హతలేదు. నిన్ను కని. ఏపుగా పెంచి చదువు చెప్పించి. డబ్బు లాగించే ఓ ఉద్యోగం నీ చేత చేయిస్తూ. మీ వాళ్ళు నిన్ను వేలం పాటకి బజారులో పెట్టి. ఎవరైతే ఎక్కువ సొమ్మిస్తే దానికి అమ్మేస్తామంటున్నారు! నువ్వు బానిసవి! నేను యజమానురాల్ని! నీ ముందు నాకు సిగ్గు ప్రదర్శనెందుకు? నువ్వే కాస్త సిగ్గూ వినయం ప్రదర్శించు! నా కాళ్ళకి దండం పెట్టి నిన్ను కొనుక్కోమని ప్రాధేయపడు! నేఅందమైన దాన్ని.... అతి మంచిదాన్ని! నువ్వే ఏ ఒంటి పిల్లి రాకాసిపాలబడ్డావా చచ్చేవే! ఏ దెయ్యం గాంధ్, గ్రహాపెత జిక్కావా. నీ తిప్పలు కుక్కలు పడవు? కాబట్టి! నువ్వే తల వంచుక్క కూర్చో! క్రీగంటి చూపులుచూడు! తలెత్తేవో పొడిచేస్తాను!" అని ఓ ఉపన్యాసం దంచేసరికి హడిలిపోయేడు పెళ్ళికొడుకు.

అప్పుడు తాయారు ప్రోస్పెక్టివ్ అత్తమామలకేసి తిరిగి ఈ విధంగా అన్నది. "ఈ మగ మనిషికన్న శ్రీ ఎండ్ శ్రీమతి గారూ, మిరు అమ్మకానికి పెట్టిన మగ మాంసాని కింతవరకూ వచ్చిన ఆఫర్స్ ఏమిటి? ఏమిటండీ మరీ ఇలా తిండయినా సరిగా పెట్టక ఎండ కట్టేసేరు? ఎలుగుబంటి బొచ్చులా ఒంటినిండా ఈ బొచ్చేమిటి? చెమట కంపు ఇక్కడికి తగుల్తోంది.... ఏ సబ్బు వాడతారు మీ శాల్తీ?"

"ఆగు పిల్లా! ఆగు! కాస్త మర్యాదగా మాటలు రానీ!"

"ఏం తక్కువ చేసేమండీ మర్యాద? ఇదివరకు జరిగిన పెళ్ళిచూపులలో పెళ్ళి కూతుర్ని సవాలక్ష ప్రశ్నలు వెయ్యకుండ వదిలేరా?"


"మేం ప్రశ్నలు వెయ్యనూ వేస్తాం; పిల్లనిచ్చుకొనేవాళ్ళు జవాబులు చెప్పనూ చెప్పాలి!"

"ఎందుకండీ చెప్పాలి? మీ అబ్బాయిని హైయెస్ట్ బిడ్డర్‌కి అమ్మకానికి పెట్టుకుంటున్నారు. మీరు కాని నన్ను నేను అమ్మకానికి పెట్టుకోలేదుగా? నే కొనుక్కొనేవస్తువు నాణ్యత గురించి అడగనా? అనుమానాలు తీర్చుకోనా? మీరు చెప్పే ధర నచ్చితే. మీవాడి నాణ్యత నచ్చితే. మాకు నచ్చితే కొంటాం....లేదా ఒక గండం పెట్టేస్తాం!"

"హమ్మ నాయనోయ్! నువ్వెక్కడదానివే తల్లీ:"

"నేను తల్లిని కానండింకా. మీవాడు తండ్రి అయి ఉండొచ్చునేమోకాని! నేను నూటికి నూరుపాళ్ళా కన్యనేనండింకా. మీవాడు బ్రహ్మచారి కాకపోవచ్చుకాని! నన్నెంద రెందరో మగాళ్ళు వలచి వచ్చేరు


బురబుర పొంగే
నురుగు
రీగల్ నురుగు




శక్తివంతమైన 'రీగల్' నురుగు బట్టలకున్న
ఎంతటి మురికినైనా సునాయాసంగా
వదిలిస్తుంది. నేడే వాడిచూడండి.

రీగల్
భారతదేశపు
అత్యధిక శక్తివంతమైన
డిటర్జెంట్ బట్టల సబ్బు

Rediffusion/D/2




కాని. నేను ఏ మగాడ్నీ ఇంతవరకూ వలచ లేదండి. మీ వాడు ఎంద రెందరు మగువల వెంటో పరుగెత్తుందొచ్చుగాని!"

పెళ్ళి కొడుక్కి పౌరుషం బుసలు కొట్టగా ఇట్లనె: "సరే! ఏ ప్రశ్నలు వేస్తావో వెయ్యి! జవాబులు చెప్తాను!"

"చెప్పగలరా అని...."

"అడిగి చూడవోయ్!" అన్నాడు హేళనగా!

అప్పుడు తాయారు, ఈ విధంబుగా ప్రశ్నించె.

## 4

"అబ్బాయిగారూ! మీరు మగ మగా? ఉత్త మగా? లేక ఉత్త ఆడా? లేక ఆడ మగా? వాటార్ యూ? జవాబివ్వండి!"

"మైగాడ్! నాకేం అర్ధం కాలేదు నీ ప్రశ్న!"

"విశదపరిచెద..అవధరింపుడు! మీరుమగ మగా అన్న ప్రశ్న యొక్క అర్థం ఇది-అంటే మీరు "హీమాన్" అని బోర విరుచుక తిరిగే ఆబోతుమృగమా? అటువంటి వారే అయితే మీకో రాంరాం! తాగేది దమ్మిడీ కల్లు.... ఊరంతా ఉమ్మే రకం. మగతనం వున్నా లేకపోయినా, నెనే నలకూబరుడ్ని, నాగేటి చాలునీ అని విర్రవీగుతాడు. ఊళ్ళో వి. కన్యలందరూ తన వెంటే పడుతున్నట్లు భ్రమపడతాడు. ఇంక పెళ్ళి అయ్యాక తన పెళ్ళాన్ని మరి పట్టించుకోడు, ఊళ్ళోని అందరి పడుచువాళ్ళ పడుచు పెళ్ళాలూ తన పొందుకోసమే అలమటిస్తున్నట్టు నమ్ముతూ అచ్చెయ్యని ఆబోతులా తిరుగుతాడు - ఇంక వీడు పెళ్ళాన్ని పెట్టే బాధలు అనేకం! ఆడది వీడికి కాలింది జోడు వంటిది!"

"ఉత్త మగ అంటే?" చిన్న బోయి అన్నాడు చిన్నవాడు -

"ఇంక ఉత్త మగాళ్ళు!... బోరవిరుచుక తిరగరు - కాని పురుష లక్షణాలన్నీ కలిగి ఉంటారు. జీవితం ఆనందోపాసనకే అని నమ్ముతూనే. పైకి. తగు మనుషులమనే బురఖా తగిలించుకుంటారు. వారు చేసే నీచ కార్యాలకి అతి ఉన్నత నామధేయాలు పెడతారు. స్త్రీలోలతని సరసత అంటారు - కల్లు తాగడాన్ని సోషలైజింగ్ అంటారు. బూతు పుస్తకాలు చదువుతూ దాన్ని శృంగార సాహిత్యం అంటారు. వీడిని పెళ్ళాడిన ఆడది. వాడు ఆడింది ఆట. పాడింది పాట అంటేనే వాడి ఆదరణ పొందుతుంది. పూర్వం యజ్ఞ యాగాది కర్మలకి పక్క నుండడానికి పెళ్ళాం కావల్సినట్టు. శ్రీ ఎండ్ శ్రీమతి అని ఇన్విటేషన్ కార్డులమీద అచ్చు కొట్టడానికీ. సభలూ, సన్మానాలకు హాజరు కావడానికీ. మంత్రో. మారేడికాయో అయితే అతడి పక్కని నిలబడ్డానికీ. తద్వారా అతడి ఘనతని పెంచడానికీ మాత్రం భార్య పనికొస్తుంది. కాని ఆ ఆడదానికి సుఖం మాత్రం ఐదేళ్ళ కాపురం తరవాత నిండుకొంటుంది! మీరే అటువంటి వారయితే మీకు శివశివా:"

"ఇంక మగ-ఆడ అంటేనో?" హడలిపోతూ అడిగేడు వటుడు!

"ఇంక మగ - ఆడ అంటే వినండి! ఇతగాడు పేరుకీ, చూపుకీ మగాడే కాని, అన్ని విధాలా ఆడారివాడే! అచ్చుక్క బుచ్చుక్క కబుర్లన్నీ చెప్తాడు! ఇంట్లో పప్పు రుబ్బి. పచ్చడి నూరి పెళ్ళానికి వంట సాయం చేస్తాడు. పిల్లల్ని ఎత్తుక తిప్పి ఆడిస్తాడు! పెళ్ళాం నెలనెలా మూడు రోజులు కేజువల్ లీవ్ తీసుకొనే ఆచారం వుంటే. "స్వయంపాకాలేం చెయమన్నావ్ శ్రీమతీ" అని అడిగి ప్రేమగా వండి వడ్డిస్తాడు. భార్యకి అడుగులకి మడుగులొత్తుతాడు! రాత్రనకా, పగలనకా కష్టపడి పని చేసి డబ్బు ఆర్జించి పెళ్ళాం దోసిట్లో పోస్తాడు. ఆమె కోరుకున్న చీరలూ,నగలూ కొనిపెడతాడు. పెళ్ళాం బంధువర్గం వుంటే అతడికి భయభక్తులు విపరీతం. అత్తగారు ఆదిశక్తిగానూ. మామగారిని మహాశివుడిగానూ భావించి పూజిస్తాడు. మరదలుంటే ఆమెని తన బాస్‌గా ట్రీట్ జేస్తాడు. ఏమే.... ఒసే .... అంటూ పెళ్ళాం కొంగు పట్టుక

(రు. 5000/- ఆకర్షణీయమైన బహుమతులు గెలవండి.)

ఈ సంవత్సరపు గొప్ప ఆఫర్ ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేపు రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ టాన్సిస్టర్ (మీ అభీష్టంపై ఏదో ఒక బహుమతి) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : అమెరికన్ డిజైన్ చీర ధర రు 60/-. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది.

| | | | |
|---|---|---|---|
| 15 | 20 | 13 | 18 |
| 24 | 9 | 22 | 11 |
| 17 | 16 | 19 | 14 |
| 10 | 21 | 12 | 23 |

సహాయమునకు 66 మాత్రమే పంపాలి

నిబంధనలు : తెల్లకాగితముపై గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 10 నుంచి 25 వరకుగల అంకెలను ఒకేసారి మాత్రమేవాడి ఎటుకూడినా మొత్తం 70 వచ్చునట్లు వేయాలి 2. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి .4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో వివాదములు. ఆలీఘర్ జ్యూరిస్ డిక్షన్‌లో మాత్రమే పరిష్కరింపబడును

ఆఖరి పోస్టింగ్ తేదీ : 26-5-78

ARVIND TEXTILES (AJ N-70) P.B. No 88, Aligarh-202001.

తిరుగుతాడు .... ఆమెకు తను భర్తనవడం తన మహాభాగ్యం అనుకుంటాడు.... పెళ్లాం ఎపుడూ అతడమీద విసుక్కుంటూ ఉంటుంది - కసురుతూఉంటుంది - ఏ నిర్ణయమూ తనంతతాను తీసుకోలేడు - "మా ఆఫిడ్ని అడగాలండీ!" అంటాడు. అతడికి భార్యవాక్కే బ్రహ్మవాక్కు! ఇటువంటి మొగుడు దొరుకుతే ఆడది సుఖపడుతుంది కాని, మనసులో ఏదో తీవ్రమైన అసంతృప్తి మాత్రం మిగిలిపోతుంది."

"అడారి - మగ అంటే ఏమిటి?" ఖిన్నుడయి అడిగేడు చిట్టిబాబు .... తాయారు అందుకుంది హుషారుగా - "ఇంక ఆడారి మగ గురించి చెపుతాను అవలోకింపుమ! ఈ మహానుభావుడు అన్ని విధాలా ఆడారివాడు! కాని మగాడిలా ఉందామని ప్రయత్నిస్తాడు. బ్రహ్మ ఇతగాడ్ని ఆడదానిగా పుట్టిద్దాం అనుకుంటూ ఆఖరి క్షణంలో మగాడిగా పుట్టించేసేడు! పిల్లిగడ్డం పేడముఖం. ఆడారినడక. పాలరాతిలాగున్నటి ఒళ్ళు. ఆడారి చూపులు. కంఠం... కాని ఆడారి వాడనిపించుకోటం ఇష్టం ఉండదు మగాడిలా వుందామని ప్రయత్నం! పెళ్ళాంతో ఎక్కడికి వెళ్ళినా, "నేను మొగుణ్ణి! నాకు తగు గౌరవం ఇవ్వండి!" అంటాడు. కాని అందరూ ఆమెకిచ్చే గౌరవం ఇతడికివ్వరు. ఇతగాడికి అసూయ ఎక్కువ. అనుమానం అధికం.. వాడివేపు చూసేవ్.. వీడివేపుచూసేవ్? అని పెళ్ళాన్ని కాల్చుకు తింటాడు! ఎవరికీ ఇతగాడిమీద లేని గౌరవం పెళ్ళాని కెక్కడ్నించొస్తుంది? ఎడా పెడా ఇచ్చేస్తుంది! ఆడదానిలా అలిగి ఎడముఖం, పెడముఖం పెడతాడు: భార్య ఖాతరు చెయ్యదు! ఈ తరహావాళ్ళు సాడిస్టులుగా తయారవుతారుట ఖూనీలూ, కుతంత్రాలూ చెయ్యగల సమర్థులు: వీళ్ళకు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ అధికం! దానినే సుపీరియారిటీగా చూపుదామని చూస్తారు: వీరు తాగరు. కిల్లీ వెయ్యరు సిగరెట్ ముట్టరు. మరో ఆడదానివేపు చూడరు: వీరికి స్త్రీలంటే ద్వేషం. పురుషులంటే ఆకర్షణ వుంటుంది. చాలామంది "నాజీ" సాడిస్టులు ఈ కోవలోనివారేనట! ఇటువంటివాడు భర్త అయితే ఆ గృహిణి పని. గోవిందా గోహోవింద!"

చింతకాయల చిట్టిబాబుకి చిరాకు వేసి అడిగేడు. "మరి ఎటువంటి మగాడు నీకు నచ్చుతాడుట?"

"మగమగా, ఉత్తమగా, ఆడారిమగా మగ ఆడా ఇవన్నీ సమపాళ్ళలో కలవాడే ఉత్తమజాతి మగాడు. ఆగర్భ భర్త కాగలడు! కాబట్టి తమరు ఏ కోవలోకి వస్తారు చిట్టిబాబుగారూ?"

"నేను ఉత్త మగమాత్రం!"

"అయితే మీకో శివశివా! దయ చెయ్యవచ్చు? ఉత్తినే సమర్పించుకుంటామని వచ్చినా మీరు నాకవసరంలేదు!"

"అవమానిస్తున్నావా?"

"ఉన్న మాటన్నాను!"

"ఇలా అయితే నీకు పెళ్ళికాదు!"

"పీడా పోయే!"


"నీకు భర్తా, సంసారమూ వద్దా?"

"ఆడదానికి మొగుడూ, సంసారం కావాలి అని సమాజం ఒప్పుకున్నప్పుడు నాకు నచ్చినవాడ్ని కట్టుకుంటాను!"

"ఇప్పుడు అనడంలేదా అలా?"

"మీరు అంటున్నారా? నాకో పెళ్ళాం కావాలి....నాకు దానిద్వారా పిల్లలుకావాలి.. నా సంసారం .... నా వంశవృక్షం .... అని మీరంటే ....నా కోడలు .... నా కొడుకుకు సంసారం....నా మనవలు....అని మీ అమ్మ


సాటిలేని పొదుపు
రీగల్ పొదుపు




'రీగల్'లో ఉన్న అదనపు శక్తి, మిగిలిన అన్ని డిటర్జెంట్ బట్టల సబ్బులకన్న ఎక్కువ బట్టలు ఉతుకుతుంది. నేడే వాడి చూడండి!

రీగల్

భారతదేశపు
అత్యధిక శక్తివంతమైన
డిటర్జెంట్ బట్టల సబ్బు

Rediffusion/D/3/R

నాన్నా అంటారు. మిమ్మల్ని వదిలేలిచ్చి నే కొనుక్కున్నా మీరు నా ఇంటికి వస్తారా? రారు; నేనే మీ ఇంటికి పోవాలి. కాబట్టి సార్ నేను మిమ్మల్ని కొననుగాక కొనను; వేడెక్కిపోయేరు వున్న సూట్‌లో డ్రింక్ పుచ్చుకోండి. నా మాటలు భారంగా వుండి వుంటాయ్. స్వీట్ తిని వెళ్ళండి!"

"జరిగిన మర్యాద చాల్చాలు; నీకో దండం!"

"మీ అందరికీ వంద దండాలు!"

పెళ్ళివారు పలాయనం చిత్తగించేరు!

అమ్మ లబో దిబో మంది - నాన్న అంత ఎత్తున ఎగిరిపడ్డాడు.

"నీకేం పోయేకాలం వచ్చిందే! బంగారం వంటి సంబంధం? కాలదన్నేవు? ఈ సంగతి ఊరూ వాడా పాకితే నీకు మరే సంబంధమూ రాదే!"

"రాకపోతే పోనీవమ్మా! నీ ఇల్లు గుల్ల జేసుకొని. తోటా దొడ్డీ అమ్మి, ఆ మగాడిని కన్నవారి దోసిట్లో పోసి. పైగా నన్నుదానం చేస్తున్నాననడం ఏమన్నా సబబుగా ఉందా నాన్నా?"

"అంతటా జరుగుతున్నదేకదా తల్లీ!"

అప్పుడు భీకర రూపాన్నిదాల్చి తాయారు ఈ విధంగా శపించింది....

"ఈ పెళ్ళిళ్ళ మార్కెట్టూ. పెళ్ళి కొడుకుల నల్ల బజారూ నాశనమౌగాక! అమ్మకానికి తమ మగతనాన్ని మార్కెట్లో పెట్టే మగాళ్ళ మగతనం మంటగలువుగాక! మూతినిండా మీసం. చెంపలనిండా సైడ్ బర్న్స్....మెడక్రింద వరకూ జులపాలు పెంచే ఈ హీరోల హీరోగిరీ .... ఏ ఆడపిల్ల నాన్న ఎక్కువ ముట్టజెప్పడానికి తయారవుతే వాళ్ళకి అమ్ముడవడానికి పని కొచ్చే వీళ్ళ వేష భాషల హీరోగిరీ హీనంగా నీచాతినీచంగా నశించుగాక! నా వంటి కన్నెపిల్లల కంట కన్నీ రొలికించిన వీరింట సిరిసంపదలు. సుఖశాంతులూ నశించుగాక!...."


ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను. ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక పీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు

BHARAT AYURVEDASHRAM (M)
Post. Katri Sarai (Gaya)


## నా చేతులు

సూర్యుని ఉదయం కోసం
ఎత్తిన నా చేతులు
తుపాకులోయ్!

— సిహెచ్. మధు

"ఆపమ్మా! ఆపు! మరి శపించకు! కన్నెపిల్ల పెట్టే శాపం ఏడేడు తరాలవరకూ తిప్పి తిప్పి కొడుతుందంటారు. శాంతించమ్మా....శాంతించు!"

## 5

తాయారు మరి పెళ్ళిచేసుకోలేదు. ఒక ప్రిన్సిపిల్‌కి కట్టుబడ్డ తాయారు ఆ ప్రిన్సిపిల్‌కే జీవితమల్లా అంకితం ఇచ్చింది. మహిళా విమోచనోద్యమాలను ఎన్నింటినో లేవదీసింది. వేదికలెక్కి ఈ క్రింది విధంగా ఉపన్యసించి. ఉత్తేజపరిచేది:

"భారత దేశంలోని కన్యలారా! ఆంధ్ర దేశంలోని అబలల్లారా! వినండి నా మాట! ఈ పెళ్ళిళ్ళ మార్కెట్లో తముని తాము అమ్మకానికి పెట్టుకొని. తమ చదువుని బట్టి. వయసునిబట్టి. కులాన్ని బట్టి. ఉద్యోగం. ఆస్తి. ఆస్తులనిబట్టి. తమ ధరలని అంచెలంచెలుగా పెంచుకుంటూ వెళ్ళే ఈ మగ మతిహీనులకి మతి వచ్చేలా చెయ్యవలసిన బాధ్యత మన మీద వుంది! ఆఫ్టరాల్. గట్టిగా మనం పట్టుబడితే కాళ్ళ మీదపడే వీక్ క్రీచర్ ఈ మగాడు! వాల్గంటి వలపు చూపుకి నీరయిపోతాడు - ఒక్క చిరునవ్వుకి చిత్తయిపోతాడు! కాని పెళ్ళి అనేసరికి అతగాడి కెక్కడలేని తిక్కా పుడుతుంది! అక్కడ మన హావభావాలు పనిచెయ్యవు! డబ్బు సంచీ ఎంత బరువుగా ఉంటే పుస్తె అంత వేగం కడతాడు.... ఇది మనం ఇకపైన సాగనివ్వం!

"దీనికొకటే మార్గం! పెళ్ళిని మనం బహిష్కరిస్తున్నాం! బాయ్‌కాట్ మేరేజ్! మగాడు మరి సంసారం ఎలా నెలకొల్పుకోగలడు! వాడి మానాన్నవాడు పిల్లల్ని కన లేడుకదా! కాని ఆర్థికంగా స్వతంత్రురాలైన ఆడదికావలి స్తేతన సంసారంతను ఏర్పరచుకోగలదు! ఓ మగాడ్ని పెళ్ళంటూ లేకుండానే ప్రేమించి. అతడి ద్వారా పిల్లలు కనడం తన సంసారం తనదిగా ఏలుకోడం కొన్ని దేశాలలో ఉంది: మగాడికి స్థిరనివాసం. భార్యా పిల్లలూ సంసారం అన్నవి లేకుండా మనం చేసినచ్చు! అందువల్ల ఒక తరం కాలం ఏ కన్నెపిల్లా పెళ్ళి చేసుకోరాదని ఇదేనా పిలుపు! ఈ వ్యవస్థమీద నాతోపాటు మీరూ తిరగబడండి!"

తాయారు ముసలి దవుతోంది. ముప్ఫయి దాటింది. నలభై దగ్గర పడింది. తాయారుకి కోరికలు లేవా? ప్రేమించాలనీ. ప్రేమించబడాలనీ లేదా? ఎందుకులేవు? కాని ఆ ప్రేమనీ. కోరికలనీ ఉద్యమంలో పెట్టేసి. స్త్రీ జన సేవకే అంకితం చేసింది బతుకు.

తాయారు జుత్తు పండ నారంభించింది. ముసలి దయింది. తన ఆదర్శాలని ఆచరణలో పెట్టించింది. ఎందరో యువతులు ఆమె అడుగు జాడల్లో నడిచేరు. పెళ్ళిని బాయ్‌కాట్ చేసేరు. వుండే మగాడ్ని తమతో వచ్చి వుండమన్నారు. అతడ్ని భర్త అని పిలవలేదు. వదిలి పోతానంటే పొమ్మన్నారు. అమ్మల కొంగులు వదిలి ఎందరో అబ్బాయిలు అమ్మాయిల కొంగులు పట్టుక వెళ్ళపోయేరు. అన్‌కండిషనల్ సరండెర్!

మహిళా మహోద్యమం గురించి ఒక గ్రంథం రాసింది తాయారు - అది బెస్ట్ సెల్లర్ అయింది. తన జీవితం ఆధారంగా నవల రాసింది. అదీ బెస్ట్ సెల్లర్ అయింది. మగాడి పశుత్వాన్నీ. ధన పిపాసనీ. జులుమ్‌నీ ఖండించింది - స్త్రీ హక్కుల కోసం పోరింది.

ఓనాడు తాయారు కళ్ళు మూసింది.... కాని ఆమె చేసేన తిరుగుబాటు అణగలేదు.

"ఆమె చచ్చింది.. ఇంక మా అబ్బాయిలకి పెళ్ళాలు. మాకు కోడళ్ళు దొరుకుతారను" కున్న కొడుకుల అయ్యలు.అమ్మలు నిరాశ పొందక తప్పలేదు....

ఎన్నో ఏళ్ల గడిచిపోయేయి.. పరిణామం తీవ్రమయింది.. ఈ క్రింది డైలాగులే. ఎక్కడ విన్నా....

## 6

"ఏమయ్యా పేరయ్యా! మావాడికో సంబంధం చూసిపెట్టవయ్యా!"

"ఎక్కడమ్మా! పెళ్ళిమాటమాత్రం ఎత్తకండి! ఏ కన్యా పుస్తె కట్టించుకుందుకి ముందుకు రానంటోంది! కావలిస్తే టెంపరరీ కాపరానికి అబ్బాయినే జంటగా రమ్మంటోంది....పుస్తెల తాళ్ళకి గుడ్‌బై!"

"అవ్వ! అవ్వ! రోజులేం ఇలా మారిపోతున్నాయి? మా రోజులలో వేలకి వేలూ కట్నం పోసుకొని కన్నెపిల్ల పెళ్ళాడి కాపరానికి వచ్చేది! బండెడు సారె తీసుకొని మరీ వచ్చేది!"

"ఆ రోజులు మరిచిపోండమ్మా! తిరిగి మీరు కట్నం ఇస్తానన్నా ఏ పిల్లా పెళ్ళికి ముందుకు రావటంలేదు!"

"ఎందుకుట?"

"నన్నడుగుతారేం? అదుగో పద్దెనిమి దేళ్ళ కన్నెపిల్ల కాత్యాయని వస్తోంది ఆమెనే అడగరాదూ?"

*   *   *

"అమ్మాయ్! కాత్యాయనీ! ఇలా రావమ్మా!"

"నమస్కారమండీ! పెళ్ళి కాని కొడుకు అమ్మగారూ, ఏం కావాలండీ?"

"నిన్ను చూస్తే ముచ్చట వేస్తోందే!"

"వేస్తే పడండి ముచ్చట!"

"ఆ ముచ్చట శాశ్వితంగా పడాలనే నా కోరిక తల్లీ! నువ్వు లక్ష్మిలా కళకళ లాడుతూ మా ఇంట తిరగాలని నా కోరిక!"

"నేను లక్ష్మిని కానండి! మీవాడు శ్రీనివాసుడూ కాడు! వారు వైకుంఠంలో వున్నారు!"

"అమ్మాయ్! మావాడ్ని పెళ్ళాడి నాకు కోడలుగా రావా?"

"రాను!"

"మా వాడు డాక్టర్ పాసయేడే...."

"పాసవుగాక!"

"నెలకి నాలుగు వేలార్జన!"

"ఆర్జించుగాక!"

"మా ఇల్లు పాలరాతి భవనం!"

"అవుగాక...."

"నీ తండ్రికి ఏభై వేలు ఇస్తామమ్మా నిన్ను మా వాడికిచ్చి పెళ్ళిజేస్తే...."

"ఇత్తురుగాక...."

"మరి?"

"ఏమయినాసరే మీ అబ్బిగాడ్ని పెళ్ళాడి మీ ఇంట అడుగు పెట్టేదిలేదు! ఇది మా ఆనాటి నాయకురాలు తాయారమ్మ తీసుకున్న నిర్ణయం. దాని గడువు పాతిక ఏళ్ళు. తరువాత అదే ఆనవాయితీ అవుతుంది!"

"ఇది అన్యాయం కాత్యాయనీ!"

"పోనీ....నా ప్రశ్నలకి జవాబివ్వండి .... మీ జవాబులు నచ్చితే మి ఇంటికి వస్తాను."

"అడగమ్మా....అడుగు!"

"మీ వాడిచేత నా మెడలో మూడుముళ్ళ పుస్తె కట్టించకుండా ఉంటారా?"

"తప్పకుండా కట్టిస్తాను ....లేకపోతే ఎలా?"

"కట్టెనుపో! మీవాడు నన్ను అందరికీ చూపి ఇది నా పెళ్ళాం!" అనకుండా ఉండగలడా?

"పెళ్ళాన్ని పెళ్ళాం అనక గొళ్ళెం అంటాడటే? మరీ చోద్యం!"

"అన్నాడుపో: మీరు నన్ను 'యిది నా కోడలు పిల్ల' అని ప్రదర్శించకుండా ఉండగలరా?"

"అదెలా? అచ్చటా ముచ్చటా తీర్చుకోనూ.... అత్తగార్ని?"

"అనినావుపో నాకు కలిగే పిల్లలకి మీయింటి పేరు తగల్చకుండా వుంటారా?"

"అదెలా సాధ్యమే? మా వంశం ఎలా విస్తరిస్తుంది?"

"అన్నారు సరె.... కాని నాకు మీ ఇల్లు ఒక జైలుగా మార్చకుండా వుంటారా?"

"గృహమే స్వర్గసీమ కదే అమ్మాయ్? జైలెలా అవుతుంది?"

"నా ఇష్టం వచ్చినప్పుడు బయటకు పోయి వస్తూ వుంటాను. ఇష్టమేనా!"

"అదెలా కుదురుతుందే? ఇల్లాలు ఇంటి పట్టున వుండక ఎలా కుదురుతుంది?"

"కదల నివ్వరుబో! పోనీ నా మగ, ఆడ స్నేహితులని ఇంటికి ఆహ్వానించి మాటాడనిస్తారా నన్ను?"

"మా వాడి పెళ్ళాని వయ్యేక మరో మగాడు నీతో ఎలా మాటాడగలడంట?"

"నా చేత ఇంటెడు బండిచాకిరీ, బండ చాకిరీ చెయ్యనివ్వకుండా చూడగలరా?"

"ఇంట్లో మన పని మనం చేసుకోమటే పిల్లా?"

"ఇన్ అదర్ వర్డ్స్ అంటే గింటే.... మీకు కావల్సింది ఒక ఆడ పనిమనిషి- కమ్ వంటమనిషి, కమ్- మీ వాడికి సుఖాన్నిచ్చే ఆడది- కమ్ పిల్లలు కని పారేసే యంత్రం కమ్ మీ సంసారానికో భానిస కదా? మీకో దండం! మీ ఆస్తికో దండం! మీ బుజ్జి బాబుకో దండం! నీ ఇంటికో దండం!"

కాత్యాయని విసురుగా వెళ్ళిపోయింది.

*   *   *

"ఏం చేతునమ్మా! ఏం చేతు! ఇంక ఈ జన్మకి నాకు కోడలూ, నా కొడుక్కి పెళ్ళాం దొరకదా? చచ్చీ చెడీ -డాక్టరు చెప్పించేము.... ఏ పిల్లా ఈ చుట్టు పక్కలకి రావడంలేదు! 'డాక్టరయితే ఇరవై నాలుగ్గంటలూ పేషెంట్లూ, మందులూ! నా ముఖం ఏం జూస్తారు. మీ వాడు స్కూల్ మాష్టరయితే ఆలోచించగలను" అందో ఒంటి కన్ను పారపళ్ళ సుందరి! దాని పొగరు మండ!"

"ఏం చెయ్యగలమండి! నా బిజినెస్సూ పడిపోయింది! రెక్కాడకుండాఉంది! మరి డొక్కెం ఆడుతుంది?" అన్నాడు పేరయ్య

"పోనీ అంగవైకల్యం ఉన్నదాన్నెవర్తినన్నా చూడవయ్యా!"

"వాళ్ళు అసలు రావటంలేదండి! వచ్చిం దగ్గర్నుంచీ వాళ్ళనిమీరు ఉద్ధరించినట్లు దెప్పుతారట! అటువంటి వాళ్ళ పొందు కోసం అంగవైకల్యం ఉన్న అబ్బాయి పాతికేసివేలు తిరిగి కట్నం ఇస్తామంటూ నిల్చున్నారు క్యూలో!"

"పోనీ ఆఫ్రికాదేశంలో నీగ్రో జాతి స్త్రీలు దొరకుతారేమో పేరయ్యా?"

ఆ బానిస రోజులు ఏనాడో పోయే యమ్మా! నీగ్రో దానికి మీ వాడు ఏం అంతాడు? గట్టిగాఆలింగనం చేసుకుందంటే చెరుకు పిప్పిలా మిగుల్తాడు మీ వాడు.... అప్పడంలా అణిగిపోతాడు!"

"ఏమిటో గడ్డు రోజులొచ్చిపడ్డాయి! ఎవరు దీనికి కారణం! మరి ఆనాటి మగ స్వర్ణయుగపు రోజులు రావా పేరయ్యా?"

"ఏం చెప్పడమమ్మా! ఆ తాయారన్నే పిల్ల తిరుగుబాటు ఫలితమిది!"

"తిరుగుబాటును అణచలేం?"

"ఆమె మరెక్కడుందమ్మా! ఆమె మతం మాత్రం వ్యాపించింది!"

"ఛీ! సిగ్గుచేటు!"

"తోటి ఆడదానివి! గర్వపడవమ్మా గర్వపడు! నీ కొడుకు గురించి ఆలోచించకు ఆడదానిగా పుట్టేవ్! ఇన్నాళ్ళకి నీ జాతి మగజాతిని చిత్తుచేసినందుకు గర్వపడు!"

"నువ్వే అంటున్నావా పేరయ్యా?"

"నేనే అంటున్నానమ్మా! నాకు డజను మంది ఆడపిల్లలు- కాని మీ వాడికి మాత్రం ఒక్క పిల్లనన్నా ఇచ్చి పెళ్ళి చెయ్యను! అదంతేనమ్మా! అదంతే! నే ఒప్పుకున్నా వాళ్ళొప్పుకోరు! వాళ్ళని చూసి నేను గర్వపడుతున్నాను!"

*   *   *

ఇదీ "తాయారు తిరుగుబాటు" కథ— ఇంతటితో ఇది సమాప్తం అవుతుందా? ఏమో ఎవరికి తెల్సు!? ★

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!